VISALAANDHRA, VIJAYAWADA Phone 376 ఉదయం Regd No. H.203

విశాలాంధ్ర

7022107

సంపుటి 15 సంచిక 316 | విజయవాడ 19-2-1966 శనివారం [6 పేజీలు 10 పై

విశాలాంధ్ర
చందావివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

మాస్కోలో దహ్లియా పువ్వుకు శాస్త్రి నామకరణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

మాస్కో సమీపంలో జరిగిన 'దహ్లియా' అనే కొత్త రకపు పువ్వుకు శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి పేరును నామకరణం చేశారని టాస్ వార్తా సంస్థ తెలియజేసింది.

మాస్కో సమీపంలోని సమినోవ్‌కా గ్రామంలోని దంపతులు ఈ నూతన జాతికి చెందిన పువ్వును ఏకసంపజేశారని టాస్ పేర్కొన్నది.

నాగ సమస్యపై ఢిల్లీలో సుహృద్భావపూర్వక చర్చలు ప్రారంభం

తిరుగుబాటు నాయకులు నలుగురితో ప్రధాని ఇందిరాగాంధి గంటసేపు భేటీ

మాస్కోలో విమాన ప్రమాదం

మాస్కో, ఫిబ్రవరి 17

నేడుదయం మాస్కో విమానాశ్రయం నుంచి కదిలిన కొద్దిసేపటిలోనే సోవియట్ టి యు - 114 విమానం కూలిపోయింది.

ఇది ప్రపంచంలోకెల్ల పెద్ద ప్రయాణీకుల విమానం.

కొంత జననష్టం కలిగిందని టాస్ వార్తా సంస్థ తెలుపుతూ సుమారు 220 మంది ప్రయాణించగల ఆ విమానంలో ప్రమాద కాలంలో 40 నుంచి 70 మంది వరకూ వుండివుండవచ్చునని విదేశీ విమాన సంస్థలు కూడు భావిస్తున్నాయి.

ఈ విమానం చెకోస్లో (కాంగో) కి ప్రమోగాత్మక ప్రయాణంలో బయలుదేరింది.

సోవియట్ ఎయిరోఫ్లోట్ ఎయిర్ వైస్ ఉప్పతాధికారి జనరల్ వ్యాచెస్లావ్ కాస్కిరోవ్‌కు శరీరం బాగా కాలింది అయనను మాస్కో వెలుపలవున్న చెమెర్ హాస్పిటల్‌లో చేర్చారు.

నిన్న జరిగిన మాస్కో విమాన ప్రమాదంలో ఎడేలాకు సంబంధించిన సోవియట్ ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల కమిటీ ఉపాధ్యక్షుడు అలెగ్జాండర్ ఎ. షెలోవ్ వున్నట్లు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ఎత్తిక ప్రావ్దా తెలిపింది.

అయన పుట్టికి సంతాపం తెలుపుతూ ప్రావ్దా వ్యాసం ప్రచురించింది.

ఈయన చాలా కాలంనుండి పార్టీకార్యకర్తగా పనిచేస్తున్నారని, సాంస్కృతికపరమైన రంగాలకై అలెగ్జాండర్ యీ ఎమానాలు బ్రెజ్ నీయడు దేశారని సాంస్కృతిక వ్యవహారాల కమిటీ అధికారులు తెలియ చేశారు.

విమాన ప్రమాదం వలితంగా యీయన తనిపోయినట్లు ప్రావ్దా ప్రకటించింది.

సంప్రతింపులు సంతృప్తికరంగా సాగుతున్నట్టు అధికారప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 18

అజ్ఞాతవాస నాగా తిరుగుబాటు ప్రతినిధివర్గం నేడు ప్రధాని ఇందిరా గాంధీతో గంటసేపు చర్చలుజరిపారు. ఈ చర్చలు అత్యంత సుహృద్భావపూర్వక వాతావరణంలో కొనసాగాయి.

విభేదాల పరిష్కారానికి కొత్తధోరణిలో ప్రయత్నించాలని ఉభయ పక్షాలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈ ప్రతినిధివర్గంలో నలుగురు సభ్యులు వున్నారు.

ఇప్పుడు అవసరమైవున్న పోరాటవిరమణను బహిరంగా ఉభయపక్షాలు అమలు జరపాలని, ఇప్పుడు జరుగుతున్న సంప్రతింపుల సంఖ్యను తగ్గించడానికి కరదా ప్రయత్నాలని నేడు జరిగిన చర్చలలో వక్కాణించ జరిగినట్లు తెలుస్తోన్నది.

నాగ రాజకీయ ఖైదీల విడుదల విషయం ఆలోచించాలని, వారు విడుదల అయితే వాతావరణం శాంతి స్థాపనకు అనుకూలంగా మారగలదని శాంతి ప్రతినిధివర్గం నేటి చర్చల అనంతరం జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

నాగ ప్రతినిధి వర్గంలో పుమూ సుత్రి, ఇమ్‌సాంగ్ మెరెన్, ఇసాక్ స్వు, అన్‌గం కలదు.

నాగ శాంతి ప్రతినిధివర్గ సభ్యులు శ్రీ దారిహో. అయనకాక్ నారాయణ, మైకేల్ స్కాట్‌లుకూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

శాంతి ప్రతినిధివర్గం తరపున నాగ ప్రతినిధులను శ్రీ దారిహో ప్రధానమంత్రికి పరిచయం చేశారు. మైకేల్ స్కాట్ ప్రార్థనతో నేడు చర్చలు ప్రారంభమైనవి.

పరస్పర విశ్వాస రాహిత్యమే నాగ సమస్యకు మూలంగా వున్నట్లు తనకు తోస్తున్నదని శ్రీ దారిహో అన్నారు.

ఈనేటి చర్చలు సంతృప్తికరంగా వున్నట్టు శాంతి ప్రతినిధివర్గం ప్రకటించింది.

మధ్య చర్చలు తిరిగి రేపు మధ్యాహ్నం 3 30 గంటలకు ప్రారంభమవుతాయి.

హైద్రాబాద్‌లో శ్రీ సుందరయ్య

హైద్రాబాద్, ఫిబ్రవరి 18

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య నిన్న ఢిల్లీనుండి హైద్రాబాద్ వచ్చారు. అయన పిలోచు ఫిబ్రవరి 21 వ తేదీన జరుగుతుంది.

అయన మాస్కోలో వైద్య చికిత్సపొంది, కోలుకొని ఇటీవలనే ఢిల్లీ వచ్చారు.

ఢిల్లీలో ఉండగా శ్రీ సుందరయ్య రాష్ట్రపతి, ప్రధాని ఇందిరాగాంధి ని కలుసుకున్నారు. తాను తిరిగి హైదరాబాద్‌కు వెళ్ళేలోగా ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకోగలనని శ్రీ సుందరయ్య విలేకరులకు చెప్పారు. మాస్కోలో తనకు అత్యుత్తమ వైద్య శిక్ష లభించిందని శ్రీ సుందరయ్య తెలియజేశారు.

ఇందిరత్వరలో కైరో సందర్శన

నాజర్‌తో ముఖ్యమైన చర్చలు సంభవం

కైరో, ఫిబ్రవరి 18

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి త్వరలో కైరోను సందర్శింత సున్నారని కైరో వార్తావ్రతిక అల్ అహ్రామ్ సంపాదకులు హెకల్ నేడక్కడ వెల్లడించారు.

హైకల్ ఒక వ్యాసంవ్రాస్తూ "ఈకిష్ట అధ్యక్షులు నాజర్ భారత ప్రధానిని కైరో సందర్శించవలసిందిగా ఆహ్వానించారని, వాషింగ్టన్ పర్యటనకు వెళ్ళే ముందుగాని, తరువాతగాని అమె కైరోలో ఆగవచ్చు"నని తెలియజేశారు.

ఇటీవల ఢిల్లీలో అమెతో తాను అనేక విషయాలపై చర్చించినట్లు కూడా ఆ వ్యాసంలో తెలిపారు.

కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శిగా శ్రీ జైన్ నియామకం?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

కేంద్ర మాజీ గవర్నరు శ్రీ ఎ. పి. జైను అఖిల భారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావచ్చునని యీరోజు విశ్వసనీయ వర్గాలద్వారా తెలియ వచ్చింది.

రాజస్థాన్ ముఖ్యమంత్రి సుఖాడియా ఈ పదవికి రావలసివుంది. కాని అయన తన పదవికి రాజస్థాన్ కాంగ్రెసులోనున్న క్లిష్ట పరిస్థితుల దృష్ట్యా రాజీనామా యివ్వలేదు. ఇప్పుడు శ్రీ జైన్ పేరు పరిశీలనలో వున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

1966-67 ప్రణాళిక

కేటాయింపులు వచ్చే నెలలో పార్లమెంటుకు సమర్పణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

వచ్చేనెలలో పార్లమెంటు సమర్పించబడనున్న ఏకవర్ష ప్రణాళిక పెట్టుబడి వ్యయం 2088 కోట్లుగా నిర్ణయించారని తెలుస్తున్నది. ఇందులో వ్యవసాయ పథకాలకు అధిక ప్రాధాన్యమిస్తారు.

పై మొత్తంలో 1095 కోట్లు కేంద్ర ప్రభుత్వ రంగానికి, 993 కోట్లు రాష్ట్ర ప్రభుత్వరంగానికి కేటాయించారు. కేంద్ర పాలిత ప్రాంతాలకు 80 కోట్లు ప్రత్యేకించారు.

ఈ సంవత్సరం కంటే 1966-67 సంవత్సరం ప్రణాళిక పెట్టుబడి వ్యయం తక్కువగా వుంది.

పోతే, వ్యవసాయ పథకాలకు మాత్రం ఈ ఏకవర్ష ప్రణాళికలో 314 కోట్లు అదనంగా కేటాయించారు.

నీటి పారుదల ఎద్దుతుక్కి పథకాలకు 489 కోట్లు; విద్యుత్తు, గనులకు 524 కోట్లు; రవాణా పథకాలకు 434 కోట్లు; పారిశ్రమిక పథకాలకు 298 కోట్లు; ఇతర పథకాలకు 20 కోట్లు ప్రత్యేకించారు.

జెనీవా ఒప్పందాలు అమెరికాచే అతిక్రమణ

సెనేటర్ వేనే మోర్స్ నిరసన

వాషింగ్టన్, ఫిబ్రవరి 18 అధ్యక్షుడు జాన్సన్ విదేశాలను నిరసిస్తున్నారని, త్వరలోనే అమెరికన్ ప్రజలు వియత్నామ్ యుద్ధాన్ని పూర్తిగా తిరస్కరించగలరని సెనెటర్ మోర్స్ వక్కాణించారు.

దానిపై జనరల్ పేలర్ సహకారమిస్తూ ప్రజలు చేసు సలహాలకు వెనుదిరగవద్దని మాత్రమే అలా జరుగుతుందన్నారు.

దానికి సెనెటర్ మోర్స్ తిరిగి జవాబిస్తూ అధ్యక్షులు పైన్య మాత్రం సహకారం వద్దనరని తాను మంటానవరంగా చెప్పగలనన్నారు.

వియత్నామ్ యుద్ధ ప్రయత్నాలకు అమెరికా ప్రజలు తమ తోడ్పాటును త్వరలోనే ఉపసంహరించగలరని అయన సెనెటు విదేశ వ్యవహారాల ఉపసంఘం సమావేశంలో వ్యాఖ్యానిస్తూ పేర్కొన్నారు.

అంతేకాకుండా సైగాన్‌లోని అమెరికన్ మాజీ రాయబారి మాక్సెల్ టేలర్ పాక్షమిస్తాను అమెరికా ప్రభుత్వం వియత్నామ్‌లో అనుసరిస్తున్న విధానాలను అయన పూర్తిగా సమర్థించారు.

లక్షల సంఖ్యలో అమెరికన్ ప్రజలు వియత్నామ్‌పై జెనీవా ఒప్పందాలను అమెరికా ఉల్లంఘించినదని డెమొక్రాటిక్‌పార్టీ సెనెటర్ వేన్ మోర్స్ నిన్న ఆరోపించారు.

జాన్సన్ ప్రభుత్వపు యుద్ధ ప్రయత్నాలకు అమెరికా ప్రజలు తమ తోడ్పాటును త్వరలోనే ఉపసంహరించగలరని అయన సెనెటు విదేశ వ్యవహారాల ఉపసంఘం సమావేశంలో వ్యాఖ్యానిస్తూ పేర్కొన్నారు.

అంతేకాకుండా సైగాన్‌లోని అమెరికన్ మాజీ రాయబారి మాక్సెల్ టేలర్ పాక్షమిస్తాను అమెరికా ప్రభుత్వం వియత్నామ్‌లో అనుసరిస్తున్న విధానాలను అయన పూర్తిగా సమర్థించారు.

ప్రతాప్‌సింగ్ కైరాన్‌కు ప్రభుత్వ ధనంతో స్మారకచిహ్నం

ప్రతిపక్షాల వాకౌట్

జలంధర్, ఫిబ్రవరి 18

మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌కు స్మారక చిహ్నాన్ని నిర్మించేందుకు నలుగురు మంత్రులు తమ తమ నివాసగృహాలను వినియోగించడం నిరసించి ఏకగ్రీవంగా వేల రూపాయల చొప్పున ఇస్తామని చేసిన ప్రకటనపై నేడు సంతాపం అసెంబ్లీలో ప్రతిపక్షాన్ని వాకౌట్ చేయించింది.

అకాలీలు, కమ్యూనిస్టులు, అభివృద్ధిరామ్ కులాలున ఇరువురు పాల్గొనలేదు. అనంతరం సభ్యులతోపాటు ఇద్దరు కాంగ్రెసు సభ్యులు శ్రీ రామచంద్ర, దేవీదత్‌గార్గులూ వాకౌట్ చేశారు.

ఈ విషయమై తెచ్చిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ హర్నామ్‌సింగ్ అంగీకరించగా పార్లమెంట్ అఫ్ అర్జన్ ద్వారా ఆ సమస్య మరల పైకి తెచ్చారు.

"ప్రభుత్వ ధనంతో కైరాన్‌కు స్మారక చిహ్నం నిర్మించడం అంటే తనిపికిన ప్రోత్సహించడమే. శత్రుత్వం పరిపుష్టం చేయడమే శ్రీ కైరాన్ అనుచరులు కోరుకున్నదన్న అభిప్రాయం దాని కలుగుతుంది." అని వారు తెలిపారు.

తమిళనాడ్ టాయిలర్స్ పార్టీ కాంగ్రెసులో చేరిక?

మద్రాసు, ఫిబ్రవరి 18

తమిళనాడు టాయిలర్స్ పార్టీలోని పలువురు గతించినవర్గం కాంగ్రెసు పంక్తులకు తిరిగి రావడానికి అనుకూలంగా వున్నదని పేర్కొన్నట్లు తెలియవచ్చింది.

1952 సాధారణ ఎన్నికలలో టాయిలర్స్‌పార్టీ 'వన్నియా' జాతి ఇలంతో ఎన్నికలను సాధించింది. తరువాత అప్పటి ముఖ్యమంత్రి రాజాజీ తన మంత్రివర్గంలో టాయిలర్స్‌పార్టీకి రెండు స్థానాలు యిచ్చారు. టాయిలర్స్‌పార్టీ కాంగ్రెసులో చేరిపోయింది. దానితో ఆ పార్టీ ఉనికి వ్యక్తపరచుగుట్టి.ది. మరల శ్రీ కామరాజ్ ముఖ్యమంత్రి పదవిని స్వీకరించిన తరువాత కూడ వన్నియా నాయకత్వాని కిచ్చిన వాగ్దానాన్నిగౌరవించి, వారి బలాన్నివినియోగపరిచారు.

గత సంవత్సరం 'వన్నియా' వర్గం కోర్కెలను కాంగ్రెసు తోసివేసిన కారణంగా, 'వన్నియా' జాతి ప్రయోజనాలను పాటించు కొనడానికి తన పూర్వపు వేదికయైన టాయిలర్స్ పార్టిని యేర్పరిచారు. కాంగ్రెసు తనపై పక్షపాతాన్ని చూపుతున్న పక్షంలో 'వన్నియా' వేదికను పునరుద్ధరించడానికి తీవ్రమైన సన్నాహాలు చేస్తున్నారు.

అన్నాట్ జిల్లాలో 'వన్నియా' జాతి కోర్కెలు పోవడమనేవి, కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహానికి గురైనట్లు తెలుస్తున్నది. దక్షిణ అర్కాటు జిల్లాలో 'వన్నియా' జాతి సభ్యులకు ఒకరికొకరు కాంగ్రెసులోకి తీసుకు రావడానికి తీవ్ర ప్రయత్నాలు జరిగాయి.

చల్లపల్లి సభలో శ్రీ రాజశేఖర్‌కు పదివేలునిధి సమర్పణ

దివి తాలూకాలో మరో రు. 15 వేలు పార్టీనిధి వసూలుకు సంకల్పం

చల్లపల్లి, ఫిబ్రవరి 17

నేడిక్కడ జరిగిన దివితాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల జనరల్ బాడీ సమావేశంలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారికి పదివేల రూపాయల పార్టీ నిధిని సమర్పించారు.

ఈ మొత్తం 19 గ్రామాలలో 800 మంది వ్యక్తులనుంచి పదిరోజులలో వసూలు చేయబడింది.

తాలూకాలోని మిగతాగ్రామాలలో మార్చి 15 వ తేదీ లోగా మరొక రు 15 వేల పార్టీ నిధిని వసూలు చేయాలన్న సంకల్పంతో తాలూకా పార్టీ నాయకత్వం, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా కదలి పనిచేస్తున్నారు.

పెద్ద గ్రామంలో వసూలైన పార్టీ నిధిని అయా గ్రామాల పార్టీశాఖల నాయకులు శ్రీ రాజశేఖరరెడ్డిగారికి నేటి జనరల్ బాడీ సమావేశంలో స్వయంగా సమర్పిస్తూ, పూలమాలలు వేశారు.

జనరల్ బాడీ సమావేశానికి 200 మంది పార్టీ సభ్యులుసమీపగ్రామాలనుండి హాజరయ్యారు.

జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు, పార్టీ కర్తవ్యాలపై శ్రీ రాజశేఖరరెడ్డి మూడుగంటల పేపు వివరించారు. తరువాత కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావుగారు అరగంటసేపు మాట్లాడారు.

దివి తాలూకాలో పార్టీనిధి వసూళ్ళ వివరాలు ఇవి:

నిడుమోలు

దివి తాలూకా, నిడుమోలు గ్రామములో కమ్యూనిస్టుపార్టీ పిలుపు మనుసరించి, శ్రీ దత్తుడుదేటి లక్ష్మయ్య, దొక్కు పున్నయ్యల ఆధ్వర్యంలో అయిదారు రు. 250 లు వాగ్దానములు వేయించి రు. 150 లు వసూలు చేయబడినవి. 3/4 ఇంకా రు. 50 లు వసూలు చేయగలమని దళము నిశ్చయించుచున్నారు. ఈ నిధి 17 వ తేదీన తాలూకా పార్టీ జనరల్‌బాడీలో శ్రీ రాజశేఖరరెడ్డిగారికి సమర్పించబడుతున్నది.

మంత్రిపాలెం

మంత్రిపాలెం గ్రామములో కమ్యూనిస్టు పార్టీ నిధికి దత్తు, లింగనేని వెంకయ్యగారలు కలసి రు 800 లు వసూలు చేయబడినవి. జనరల్‌బాడీలో రాజశేఖరరెడ్డిగారికి యివ్వబడినవి. ఈ గ్రామములో యింకా రు 150 లు వసూలు చేయగలమనే నమ్మకంతో దళము వున్నది.

కొండవరం

కొండవరం గ్రామములో కమ్యూనిస్టు పార్టీ నిధికి దత్తు, అత్తలూరి శేషాచార్యులు, అత్తలూరిలక్ష్మీనారాయణగారు ఒకరోజుగా అయిదారి రు. 400/లు వసూలు చేయబడినవి. 17 వ తేదీన జరిగిన తాలూకా పార్టీ జనరల్ బాడీలో రాజశేఖరరెడ్డిగారికి నిధి యివ్వబడునైనది.

పెదపూడి సెంటరు

పెదపూడి సెంటరులో దత్తు, వడుగూరి వెన్నకేశవరావు, నూతుంపాటి వెంకటేశ్వర రావుగారలు ఒక దళముగా ఇయిదారి రు. 550 లు వాగ్దానములు వేయించి, రు. 400 లు వసూలు చేయబడినవి. ఈ నిధిని రాజశేఖరరెడ్డిగారికి సమర్పించబడుతున్నది. ఈ గ్రామములో యింకా రు. 150 లు

(మిగతా 5 వ పేజీలో)

బిల్లాకు కట్టుబెట్టిన ప్రభుత్వ బంజరు

పంజాబ్ శాసనసభలో అనధికార తీర్మానంపై గగ్గోలు

చండీగఢ్, ఫిబ్రవరి 17

బిల్లా కంపెనీ కిచ్చిన భూమిలోని పరిశీలించే బంధువులు అరుగుమంత్రులలో కమిటీ యిముంచ బడింది. ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్ నేడు పంజాబు శాసనసభ అరగంట విరామానంతరం పునస్సమావేశ మయినప్పుడు ప్రకటించారు

పంజాబ్ శాసనసభలో బిల్లాకు వ్యవసాయ భూములు కట్టబెట్టడం సమస్య మీద గందరగోళం జరిగి స్పీకరు శ్రీ హర్నామ్‌సింగ్ శాసనసభ ఒక అరగంట వాయిదా వేశారు.

బిల్లాకు పిత్తనాశక్షేత్రం నడపడానికిచ్చిన కొలను రద్దుచేయాలని తెచ్చిన అనధికార తీర్మానం మీద ప్రభుత్వ పక్ష, ప్రతిపక్షాలవారి మధ్య మాటలు పెరిగాయి

తీర్మానం తెచ్చినది కాంగ్రెసు సభ్యుడు శ్రీరామ్ వారిగార్, అయన తీర్మానం విషయం

(మిగతా 2వ పేజీలో)

ఉద్రిక్తత తగ్గుదలకు తోడ్పడే చర్య

కాశ్మీర్‌లో భారత-పాక్ బలగాల తగ్గుదలకు జరిగిన ఒప్పందంపై లోక్‌సభలో చావన్ ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

జమ్మూ - కాశ్మీరులో యుద్ధ విరమణ రేఖకు యిరువైపుల వున్న పాయింటు ఎలా అను 1949 యుద్ధ విరమణ ఒప్పందంలో అంగీకరించబడిన స్థానానికి తగ్గించడానికి భారత - పాకిస్తాన్ ఉభయదేశాలు అంగీకరించాయని లోక్‌సభలో నేడు రక్షణ మంత్రి శ్రీ వై. బి. చావన్ అన్నారు.

ఈ బలగాల తగ్గింపు కార్యక్రమం ఏప్రిల్ మొదటితేదీనాటికి పూర్తికాగలదని అయన అన్నారు. కాశ్మీరులో యుద్ధవిరమణరేఖ పొడవునా యుద్ధవిరమణ పరతులను అంగీకరించాలని ఉభయదేశాలు కాస్కొంటు శాంతి ప్రకటనలో అంగీకరించాయని శ్రీ చావన్ అన్నారు.

కాశ్మీరు ప్రకటనను అమలుపరచడానికై చేయవలసిన ప్రయత్నంలో యిదొక ధర్మ అని అయన అన్నారు.

ఈనెల 9, 10 వ తేదీలలో రావల్పిండిలో భారత సర్వసైన్యాధ్యక్షులకి, పాకిస్తాన్ సర్వసైన్యాధ్యక్షులకి జరిగిన సంభాషణలో యీ బలగాలను తగ్గింపు విషయంపై తర్క పూర్తి అయిందని శ్రీ చావన్ అన్నారు.

1949 కరాచీ ఒప్పందం ప్రకారం, భారత, పాకిస్తాన్, దేశాలలో వున్న ఐ.నా.న. పరిశీలక బృందాలు అంగీకరించిన మేరకంటే, జమ్మూ - కాశ్మీరులో, సాయుధబలాలు, పొరపైనివుంటు యున్నట్టు వుండగూడదని యీ ఒప్పందం తెలియచేయుచుంది.

అమోదించిన సంఖ్య మేరకు సైన్యాల తగ్గింపును యీ పరిశీలక బృందాలు తనిఖీ చేయడానికి గూడా ఉభయదేశాలు అంగీకరించినట్లు యీ ఒప్పందంలో వుంది.

ఈ ఒప్పందంపై వచ్చిన కొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ శ్రీ చావన్ ఆకస్మికంగా చైనా దాడిని మొయిర్కొనడానికి వీలుగా సైనిక తర్కలను యీ తగింపును ఎలాంటి సంబంధంలేదని అన్నారు.

ఈ ఒప్పందం కాశ్మీరులో యుద్ధవిరమణ రేఖ పొడవునా ఉద్రిక్తతను సడలించడానికని, గత సంవత్సరం చౌరాలుసాగుటవల్ల పాకిస్తాన్‌తో జరిగిన సంప్రదింపులను గూడాతగ్గించగలదని అయన అన్నారు.

మళ్ళీ పాకిస్తాన్ దాడిచేస్తే భారతదేశం పరిస్థితిని ఎలాదుర్కొన గలదని అనేకమంది

(మిగతా 5 వ పేజీలో)

అమెరికాలో పశ్చిమ దేశాల రక్షణమంత్రుల సమావేశం

వాషింగ్టన్, ఫిబ్రవరి 17

అణుశక్తి పథకాలలో ఉమ్మడిగా పనిచేయడానికి వీలుగా కొన్ని తర్కలను తీసుకోవడానికి వాషింగ్టన్‌లో తూర్పు అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీ, ఇటలీ, ఆస్ట్రేలియా రక్షణమంత్రులు సమావేశం ప్రారంభించారు. ఈ సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది. అణ్వస్త్రాలతోనంతహాపహాలమయిన పశ్చిమ జర్మనీ కోర్కెను దృష్టిలో పెట్టుకొని యీ రక్షణమంత్రులు వేరుగా చర్చలు జరుపుతున్నారు.

నాగార్జున సాగర్‌లో బియ్యానికి కటకట

చంటిబిడ్డలతో బియ్యం డిపోలవద్ద స్త్రీల పడిగాపులు

విజయపురి, ఫిబ్రవరి 17

నాగార్జున సాగర్‌లో బియ్యం దొరక కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారు. ఉంటి బిడ్డలతో డిపోలవద్ద స్త్రీలు పడిగాపులు పడివున్నా బియ్యం లభించడంలేదు. పరిస్థితులు నానాటికి విషమిం చుతున్నాయి.

18 వ తేదీ ఆదివారం బట్వాడాలు అంది, మొదటివచ్చిన వారికి మాత్రమే బియ్యం దొరుకుతున్నవి. ఆలస్యంగా పోయినవారికి అందుటలేదు. సోమవారం బట్వాడా తీసుకున్న వారికివి వేరే చెప్పనవసరంలేదు. బియ్యం కొరకు పోగా లేవని చెబుతున్నారు. లోగడ విజయపురి దక్షిణంలోనే 85 కొట్లల్లో బియ్యం అమ్మేవారు, కాని ఇప్పుడు 21 మంది కేలైసెన్సులు ఇచ్చియున్నారు. వారు తెచ్చిన బియ్యం చాలక ప్రజలు తండోపతండాలుగా కొట్ల వెంబడి తిరుగుచున్నారు. ఈ స్థితివిషయం కార్మిక నాయకులు ఎస్టేట్ ఇంజనీరును కలుసుకొని ఈ పరిస్థితిని వివరించారు. వారు కూడా ఈ పరిస్థితి వాస్తవమని అంగీకరించి జిల్లా సప్లయి అధికారుకి టెలిగ్రామ్ యిచ్చారు. యూనియన్ ద్వారాకూడా జిల్లా సప్లయి అధికారుకి టెలిగ్రామ్ యివ్వటం జరిగింది. కార్మిక నాయకులు వర్తక సంఘములవారు కూడా 11 వ తేదీన సాగర్‌నుండి పల్నాడుకాలువా తహశీల్‌దారుకు కలుసుకొనుటకు కాలువపైన్నుండి ఒక్క జరిగిన్నదనే వివరం రాష్ట్రాల నుండి 30 వేలకు పైచిలుకు కార్మికులున్నారు. కనుక జొన్నలు, సజ్జలు, రాగులు, గోధుమలు గూడా సరిగా సప్లయిచేసి పైన పరిస్థితిని తక్కు పరచుటకు పూనుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

థాయ్‌లాండ్‌నుంచి 150 వేల టన్నుల బియ్యం కొనుగోలు

బాంకాక్, ఫిబ్రవరి 17

150 వేల టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేయడానికి భారత ప్రభుత్వం థాయ్‌లాండ్‌తో నేడొక ఒప్పందంపై సంతకం చేసింది.

హుజూర్ నగర్‌లో ఆర్. టి. సి. బస్ రవాణాపూర్తిగా బంద్

కండక్టరుపై పోలీసులుజరిపిన దురాగతానికి నిరసనగా

(విశాలాంధ్ర ప్రత్యేకవార్త)

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 18

టిక్కెట్ లేకుండా బస్‌లో ఎక్కి ప్రయాణం చేయడానికి అభ్యంతరం చెప్పిన కండక్టరును పోలీసులు దారుణంగా కొట్టి దౌర్జన్యం చేసినందుకు నిరసనగా నిన్న ఇక్కడ 16 ఆర్.టి.సి. బస్సులు కదలకుండా నిలిచిపోయాయి.

ఈ పోలీసుల దురాగతంపై తక్షణ చర్య తీసుకుంటామని హామీ యిచ్చిన తరువాత రాత్రి 9-30గంటలకు బస్‌లు కదిలాయి. సుమారు ఏడెనిమిదివందల మంది ప్రయాణం ఇంచుమించు నిన్న ఆగిపోయింది. దెబ్బలుతిన్న కండక్టరును హుజూర్ నగర్ ఆస్పత్రిలో చేర్పించారు.

నిన్న హుయాంత్రం హైదరాబాద్‌నుండి హుజూర్‌నగర్‌కు వచ్చే ఎక్స్‌ప్రెస్ ఆర్. టి. సి. బస్సు కండక్టర్ శ్రీ పి. వి. రావుగారిని హుజూర్‌నగర్ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫీసు రైటర్, కోడాడు పోలీసు స్టేషన్ రైటర్ యిద్దరూ కలసి విపరీతంగా కొట్టారు. దెబ్బలుతిన్న కండక్టర్‌ను ప్రస్తుతం హుజూర్ నగర్ ఆస్పత్రిలో చేర్చారు.

హుజూర్‌నగర్‌కు 10 మైళ్ళ దూరంలో వున్న గరిడేపల్లి స్టేషనవద్ద రాత్రి 9 గంటల సమయంలో పై ఇద్దరు పోలీసులు బస్సు ఎక్కి టికెట్ లేకుండా హుజూర్‌నగర్ వరకు తీసుకు వెళ్ళమని అడిగారు. కండక్టరు అందుకు నిరాకరించి వారివద్ద టికెట్లు డబ్బు వసూలు చేశారు.

బస్సు హుజూర్ నగర్‌లో ప్రవేశించగానే ఆ పోలీసువారు బస్సును అడ్డుకు బెల్ కొట్టారు. అయితే డ్రైవరు బస్సు ఆపలేదు సరికదా పోలీసువారు కండక్టరును బూతులతిడుతూ కొట్టారు. బస్సు స్టాండ్‌లోకి (దాదాపు 6 వర్లాంగులు) వచ్చే

(మిగతా 5 వ పేజీలో)

దక్షిణ వియత్నామ్‌లో అమెరికా - సైగాన్ ముఠా వక్షాలు

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 18

దక్షిణ వియత్నామ్‌లో గత అయిదేళ్ళలోనూ అమెరికా, దాని అండ బలం మొత్తం పెట్టి లక్షల మంది వరకు వియత్‌కాంగ్ సైన్యం చేతిలో నష్టపడి వుంటారని దక్షిణ వియత్నామ్ జాతీయ సంపదనుఅధ్యక్షుడు ఎన్‌గుయెన్ గోంవో

వియత్నామ్ సైనికులు పతనమవుతున్నారు ఈ యుద్ధంలో నష్టపడిన యుద్ధ సామగ్రి సంఖ్య 2500 వరకు వుంటుంది.

దక్షిణ వియత్నామ్‌లో అమెరికా నెలకొల్పిన 8 వేల కేంద్రాలు గ్రామాలలోను 8 వేల కేంద్రాలు గ్రామాలను వియత్‌కాంగ్ నాశనం చేసినట్లు అయన వివరించాడు.

విశాలాంధ్ర

రైతులపై లెవీ ఉత్తర్వు రద్దు

ప్రస్తుతం తొమ్మిది జిల్లాలలో మాత్రం అమలులో ఉన్న రైతులపై ధాన్యం లెవీ పద్ధతిని ప్రభుత్వం రద్దు చేసింది. ఇకముందు రాష్ట్రమంతటా మిల్లర్ల నుండే ధాన్యం సేకరించే పద్ధతి అమలు జరుగుతుందన్నమాట

నాలుగు నెలల క్రితం రైతులపై లెవీ పద్ధతిని ప్రవేశ పెట్టినప్పుడే ఈ పద్ధతి తీవ్ర విమర్శలకు గురైంది. ధాన్యం బాగా పండే కృష్ణా, తూర్పు గోదావరి జిల్లాలలో, రైతుల నుండి పరాసరి గాక, మిల్లర్ల నుండే సేకరించాలని, మిగతాజిల్లాల నుండిమాత్రమే రైతులనుండి లెవీ సేకరించాలని ప్రభుత్వం ఆనాడు నిర్ణయించింది.

లెవీ మొత్తాన్ని నిర్ణయించడంలో పేదరైతాంగానికి బాధ కలిగించే విధంగా ఆనాటి ఉత్తర్వు ఉన్నది. రాష్ట్రమంతటా ఒకేరకమైన పద్ధతిని కాక, కొన్ని జిల్లాలలో మాత్రమే రైతులనుండి లెవీ పద్ధతిని ప్రవేశ పెట్టడం. అందునా పేదరైతాంగాన్ని ఉద్యోగస్తులు, అధికారులు వేధించటానికి వీలుగా ఉత్తర్వులు చేయటం పంటపండినా వండుకోలేకపోయినా, స్వంత వినియోగానికి అవసరమైన ధాన్యాన్ని తూడా వదలకుండా రైతాంగంనుండి నిర్బంధంగా ధాన్యం వసూలు చేయటం, మొదలైన ప్రజా వ్యతిరేక ధోరణులుగల లెవీ పద్ధతి నాటినుండి తీవ్ర విమర్శలకు గురి అవుతూ వచ్చింది.

ఆంధ్రప్రదేశ్ సాధారణంగా మిగులు రాష్ట్రం కాని ఈ ఏడు అనావృష్టి పరిస్థితుల ఫలితంగా తరుగు రాష్ట్రమైంది. గత సంవత్సరం 7.1 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తికాగా, ఈ ఏడు రాష్ట్రంలో 4.2 మిలియన్ టన్నుల మాత్రమే ఉత్పత్తి అయిందని అంచనా. దాంతో పాటు ఈ ఏడు ధాన్యం సేకరణకూడా చాలా అసంతృప్తికరంగా ఉంది.

2 లక్షల టన్నుల పైచిలుకు ధాన్యం. 14 లక్షల టన్నుల బియ్యం లెవీ రూపంలో సేకరించాలనే లక్ష్యం చేపట్టగా, ఇంతరకూ, సుమారు 50 వేల టన్నుల ధాన్యాన్ని, 31 వేల టన్నులబియ్యాన్ని మాత్రమే దాదాపు సేకరించటం జరిగిందని, కలెక్టర్ల సమావేశంలో వెలడైయింది.

ఈ వైఫల్యాల కారణంగా డిసెంబరు మధ్య కాలంలో, రైతులనుండి లెవీ రూపంలో ధాన్యం సేకరించే పథకాన్ని మరో నెల్లిమిది జిల్లాలలో ప్రభుత్వం రద్దు చేసింది ఇప్పుడు ఈ పథకం రాష్ట్రమంతటా రద్దవుతున్నది. లెవీ పేరుతో, రైతాంగంపై అధికారులు జులుం ప్రదర్శించే పద్ధతి ఇక అంతమౌతుంది.

ఆ మేరకు ఈ లెవీ పద్ధతి అంతమైనందుకు సంతోషించ వలసిందే. ధాన్య సేకరణలో రాష్ట్రమంతటా ఒకే పద్ధతి అమలు జరగటంవల్ల జిల్లాల మధ్య అసమానతలైన ఏర్పడుతుంది. ఇప్పటికే ఈ పద్ధతి అమలు జరుగుతుండగా ఉండటానికి కూడా తోడ్పడుతుంది.

కాగా, మిల్లర్లనుండి సమర్థవంతంగా ధాన్య సేకరణను ప్రభుత్వం చేస్తున్నదా, చేయగలదా అనే ప్రశ్నలు మాత్రం ఎదురౌతాయి. గతానుభవాన్నిబట్టి చూస్తే అలా జరుగుతుందనే నమ్మకం కలగలేదు.

ఏమంటే రైతులనుండి మిల్లరు కొనుగోలుచేసే ధాన్యానికి సరైన లెక్కలుండవు అడుగడుగునా దొంగ మార్కెట్లోకి ధాన్యం, బియ్యం ప్రవహిస్తూనే ఉంటాయి మిల్లర్లు, ధాన్యం నిల్వదారులు, పెద్ద భూస్వాములు ఒక కూటమిగా ఏర్పడి, వ్యవహరిస్తూ ఉండటం కొత్తగాదు. ఈ కతుల ఒకదిక్కే ప్రభుత్వం నిరంతరం లొంగుబాటు ప్రదర్శిస్తూ ఉండటం తెలిసినదే

కనుక, ధాన్య సేకరణను ప్రభుత్వం జయప్రదంగా నిర్వహించాలంటే, ధాన్యం రైతులనుండి మిల్లర్లకు చేరేటంత వరకు ఆగి, ఆ విమ్మట మిల్లర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి, ధాన్య సేకరణచేసే లాభంలేదు

పంట తరుణంలో మార్కెట్లోకి ప్రవేశించి, నిర్బంధంగాలెవీకూడా కాక సరసమైన ధరకు ప్రభుత్వమే సరాసరి గుత్త ధాన్య సేకరణకు పూనుకోవాలి ప్రభుత్వం పద్ధతగిన విధి విధానాలు ఏర్పడటానికి అదొక్కటే మార్గం.

రైతులనుండి గుత్తసాగిచడికపై ధాన్యం కొనుగోలు చేయాలంటే ఆహార ధాన్య కార్పొరేషన్ ద్వారా ఈ పని జరగాలి రైతుకు గిట్టుబాటు ధరను, ఇవ్వటంతోపాటు. ఎరువులు వ్యవసాయ పనిముట్లు మొదలైనవాటిని రైతాంగానికి సరసమైన ధరకు అందచేయాలి. పంట రైతుల చేతిలోకి రాకముందే, రైతాంగం నుండి కాంట్రాక్టు చేసుకొని. 75 శాతం డబ్బు అడ్వాన్సుగా చెలించాలి. ఇటి పౌరకార్యాలను రైతాంగానికి కలిగించి రైతాంగం ఆహార ధాన్య కార్పొరేషన్‌కు ధాన్యం అమ్మేఏర్పాటు ముందుగాచేసుకోవాలి

ఇదంతా పెద్ద బాధ్యతఅయినమాట నిజమే. కాని ఈ బాధ్యతను స్వీకరించకపోతే, ప్రభుత్వం ప్రజలకు చౌకగా తిండి గింజలు సప్లయిచేసే బాధ్యతను ఎన్నటికీ నిర్వర్తించ లేదు.

కనీసం వచ్చే పంట తరుణానికైనా ఇటి ఏర్పాట్లు ప్రభుత్వం ముందుగా చేసుకుంటేనే, ప్రభుత్వ ధాన్య సేకరణ జయప్రదమౌతుంది అలా గాక గతంలోలాగే, కేవలం మిల్లర్ల ఏ ఆధారపడి ధాన్యాన్ని సేకరించదలుచుకుంటే, ప్రయోజనం లేదు రైతులనుండి సరాసరి లెవీ సేకరణలో ప్రభుత్వం ప్రయత్నం విఫలమైనట్లే మిలరనుండి సేకరించటంలోకూడా ప్రభుత్వం విఫలమై తీరుతుంది.

అస్సాం ప్రమాదానికి నాగవిద్రోహులు కారణం

రైల్వే అధికారి ప్రకటన; మృతుల సంఖ్య 37 కు పెరుగుదల

షిలాంగ్, ఫిబ్రవరి 17

ఈశాన్య రైల్వేలోని దిమాపూర్ వద్ద నిన్న రాత్రి జరిగిన మెయిల్ ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 37 కు పెరిగింది. శరీరాలు తుండె తుండెలుగా తెగి పోవడంచేత ఆ లెక్క ఇంకా పూర్తి కాదని అధికారి ఒకరు ప్రకటించారు. 52 మంది గాయపడ్డారు. వారిలో కొందరి స్థితి చాలా ప్రమాదకరంగా వుంది.

దిమాపూర్-మరియాని సెక్టర్‌లోని వ్యాటింగ్ స్టేషను సమీపదరి కమర్‌జురరికి మెయిలు వేగంగాపోతూ.ది. సరిగ్గా 8 గం.20 నిముషాలకు రెండు డైమ్ బాంబులు పేలేయి ఆ ఎక్కడి నింపగా జరం క్రిక్కిరిసి వున్నారు.

మొదటి ప్రేలుడుతో 14 మంది అక్కడి కక్కడ తప్పిపోయారు. మరికొద్ది క్షణాలలో అదే పెట్టెలో ఆరతన్న పెద్ద ప్రేలుడు జరిగింది.

గాయపడినవారిని గోలాఘాట్, జోర్హాట్ హాస్పిటళ్ళకు చేర్చారు.

రైలులో మరోరాండు పేలవలసినదిగన బయిన వార్త తెలియగానే జోర్హాట్ రిహ్యూబిలిటేషన్ సైనికాధికారులకు తెలుపుచేశారు వెంటనే తగు చర్యలు తీసుకొన్నారు.

రెండో ప్రేలుడు జరగగానే ప్రయాణీకులందరినీ మెయిలునుంచి దింపేశారు. రిజర్వ్ పెయిన్‌లో వారిని పంపేశారు.

లోక్‌సభలో ప్రశ్నలు

ఈప్రేలుడు ప్రమాదంపై పార్లమెంటు మంత్రి రామేశ్వర్ సింగ్ రోజవరకూ ఒక ప్రకటన చేశారు. నాగా తిరుగుబాటుదారులు విధ్వంసకర్యలకు పథకాలరంగా వున్న రైలు రూట్లు ప్రక్క అరణ్యాన్ని కొట్టంచి వేస్తూనుంటూ చేసిన దాడులను ప్రభుత్వం చెల్లించలేదని శ్రీ హేమారావు అన్నారు. 'ఇదు వంటి ప్రమాదం ఇదే మొదటిది కాదు.' అన్నారు.

ప్రధాన మంత్రిగా వారి నాయకుడు మాట్లాడేందుకు లేస్తే వచ్చినవన్నీ ఈ పేలుడు జరిగిందని, ఆ స్థితిలో పంచనిలుపుతూ తప్పుబట్టి ప్రమోదనమేమిటని అడుగ గొంతిత్తి ప్రశ్నించాడు.

ప్రధాని ఏమీ మాట్లాడలేదు. ప్రమాదానికి సంబంధించి ప్రశ్నలను మాత్రమే అడుగ తగలనని స్పీకర్ శ్రీ హనుమన్తయ్యగారన్నారు

దుకాణాల వ్యాపారసంస్థల బిల్లులో మినహాయింపులవల్లనష్టం

శాసనసభలో ప్రతిపక్ష సభ్యుల విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 17

దుకాణాలు వ్యాపార సంస్థల బిల్లులోని మినహాయింపుల మూలంగా, ఏ ఉద్దేశ్యంతో బిల్లు తేలుందో ఆ ఉద్దేశం నెరవేరకుండా పోతుందని నేడు శాసనసభకు బిల్లుపై చర్చ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ విమర్శించారు.

వ్యాపార సంస్థలలో పనిచేసే ఉద్యోగులు తమకు రావలసినదేమీలేదని భావించినట్లయితే, పారిశ్రామిక వివాదాలచట్టం క్రింద ఆ విషయమై వివాదాన్ని లేవనెత్తించవచ్చునని కార్మికశాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు శాసనసభలో చెప్పారు.

దుకాణాలు, వ్యాపార సంస్థల బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ అయన పై విధంగా తెలియజేశారు.

ఈ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్న అన్ని పక్షాలవారు ఈ బిల్లుకు ప్రతిపాదించిన సవరణలు తమ హర్షం వ్యక్తపరచారు దాన్ని.

ఈ బిల్లుపై జరిగిన చర్చకు మంత్రి శ్రీ గురుమూర్తి సమాధానిస్తూ, ఈ బిల్లును రూపొందించేముందు ఈ బిల్లు పరిధిలోనికి వచ్చే ఇతర రాష్ట్రాలలోను, ఎదేశాలలోనూ బిల్లును పరిశీలించామని చెప్పారు.

వ్యాపార సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు తమ హక్కులను తెలియచేసే విధంగా ఈ బిల్లు లోనే పొందుపరచటం సరికాదని అన్నారు. దానిలో గల కొన్ని ఇబ్బందులు కూడా ఈ బిల్లులో దాన్ని పొందుపరచటానికి అవరోధంగా నిలిచాయని చెప్పారు. దుకాణాలు, వ్యాపార సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు భద్రత కలిగించడం ఈ బిల్లులో విస్తారంగా చెప్పారు. వీరికి గ్రాట్యుయిటీ చెల్లించాలని బిల్లులో పొందుపరచటం జరిగిందని ఈ ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడటానికి ఈ బిల్లు ఉద్దేశించబడ్డదన్న విషయాన్ని ఇవి రుజువు చేస్తున్నదని చెప్పారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బి. హెచ్. నాగభూషణరావు కలుగజేసుకొని ఏమోగాని చిన్న దుకాణాలు, వ్యాపార సంస్థలనుగాక అన్ని దుకాణాలకు వ్యాపార సంస్థలకు, బోనస్ చట్టం వర్తించేటట్లు చూడాలని అన్నారు.

గ్రాట్యుయిటీ అన్నది ఈ బిల్లు అంధ్ర ప్రాంతానికి వర్తించనట్లున్నదని, రాష్ట్రం లోని 31 శాతం వర్తిస్తాయి ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ పథకం త్రిపురికి వస్తారని మంత్రి శ్రీ గురుమూర్తి చెప్పారు.

ప్రతిపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణమాట్లాడుతూ ఈబిల్లులోనికి వచ్చిన వివిధ వర్గాలు పొందిన మినహాయింపులు మామూలు మాత్రకారణలేనని అన్నారు. పండుగ దినాలను, సంతలోజాలను సెలవులనుండి మినహాయింపు ఇవ్వటంవల్ల సమర్థతకాదని చెప్పారు.

ఈ మినహాయింపులవల్ల ఈ బిల్లువల్ల ఉద్యోగులకు ఉద్దేశించిన విధి ప్రయోజనం నెరవేరదని చెప్పారు. పీస్‌రేట్లను, లోడింగు అన్‌లోడింగు పనివారిని ఈ బిల్లునుండి మినహాయించటం మరొక విధానపరమైన విషయమని చెప్పారు. పనిచేసిన సెలవు రోజులు మామూలు సెలవు రోజులు సెలవు యివ్వాలని చెప్పారు. శీతంమీద ఆరేళ్ళ సెలవు విషయం సక్రమంగా బిల్లులో స్పష్టపరచాలని కోరారు.

అప్రస్తుతసెలవుల దరఖాస్తులను 15 రోజులకు ముందుగా సంపాదిస్తే వీరందరనను తొలగించి శేషం యజమానులకు తెలియచేయటం ద్వారా సెలవును పొందే ఏర్పాటుచేయాలని చెప్పారు.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు మాట్లాడుతూ, ఈ బిలువల్ల దుకాణాలు, వ్యాపార సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు భద్రత కలిగించటం ఈ బిల్లులో విస్తారంగా చెప్పారు.

పీస్‌రేట్

ప్రస్తుత స్థితిలో కంప్యూటర్ లు మనకేమాత్రం తగవు

ఎల్. ఐ. సి. తలపెట్టిన పథకానికి ఉద్యోగుల తీవ్రమైన అసమ్మతి

బాపట్ల, ఫిబ్రవరి 17

జీవితబీమా సంస్థ బాపట్లశాఖ ఉద్యోగుల పరిషత్ అధ్వర్యాన యీ నెల 14 వ తేదీన బాపట్లలో తాలూకా యస్. జీ. వోల సంఘ కార్యాలయంలో యంత్రీకరణ నిరోధక సదస్సు జరిగింది. ఆ సాయంత్రం స్థానిక న్యాయవాదులు శ్రీ లక్ష్మణ మూర్తీశ్వరరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. మచిలీపట్నం డివిజన్ ఎల్. ఐ. సి ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సాంబశివరావుగారు ప్రారంభోపన్యాసం యిచ్చారు. స్థానిక సంఘ కార్యదర్శి శ్రీ ఎ. రాధాకృష్ణమూర్తిగారు ఆహ్వానిస్తూ సదస్యులకు స్వాగతం చెప్పారు. ఎల్. ఐ. సి. తలపెట్టిన ఈ యంత్రీకరణ విధానాన్ని గట్టిగా, ఉద్యోగుల న్యాయమైన నూతనలను జరపకుండా న్యాయవాదులు శ్రీ వడ్డూరి సీతారామారావు, శ్రీ వై. ఆర్. కె. రెడ్డి శ్రీ ఎస్. సత్యనారాయణ, తాలూకా యస్. జీ. వోల సంఘ అధ్యక్షులు శ్రీ ఎం. వెంకటేశ్వరరావు, జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ కత్తుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఐ. ఎల్. టి. డి. వర్కర్సు యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ కివాలాశెట్టి ఆంజనేయులుగారు మరియు పలువురు దాయి. శ్రీ ఎ. రాజేశ్వరరావుగారి అధివందన మలతో సభ సమాప్తమైంది.

యంత్రీకరణను వ్యతిరేకించే యీ సదస్సులో స్టేట్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్, ఆంధ్రా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్, తాలూకా యస్. జీ. వోల సంఘం, కె. కర గనుల బోర్డర్ మరియు, ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్, మునిసిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ యూనియన్, మునిసిపల్ వర్కర్స్ యూనియన్, పట్టణ ప్రాథమికోపాధ్యాయ సంఘం, జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం, అగ్రికల్చరల్ స్టోరేజ్ వర్కర్సు యూనియన్, సెంట్రల్ ఫెడరేషన్ ఆఫ్ ఇన్సూరెన్సు ఫీల్డు వర్కర్సు ఆఫ్ ఇండియా, చీరాల యల్. ఐ. సి. ఏజెంట్సు అసోసియేషన్ లు ప్రతినిధులు పాల్గొన్నారు.

మచిలీపట్నం డివిజన్ కార్యదర్శి వివరణ

బాపట్ల, ఫిబ్రవరి 17

మచిలీపట్నం డివిజన్ ఎల్. ఐ. సి. ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సాంబశివరావుగారు విశాలాంధ్ర విలేకరిని కలుసుకొనగా తాము కంప్యూటర్లను తుందుకు వ్యతిరేకిస్తున్నారో వివరిస్తూ ఆయన క్రింది విషయాలను వెల్లడించారు.

ఎలక్ట్రానిక్ కంప్యూటర్లను యల్. ఐ. సి. లో ప్రవేశ పెట్టడానికి ప్రయత్నాలలో వున్నారనీ, ఒక్కొక్కటి 50 వేల ఖరీదునేసే యీ యంత్రాలను కొనడానికి 55 లక్షలు ఖరీదు అవుతుందన్నారు అద్దె కయితే సంవత్సరానికి 50 వేలు చెల్లించాల్సి వుంటుందనీ, ఒక మిషన్ నడపడానికి సుమారు కోటి రూపాయలు ఖర్చవుతుందని, దీనివల్ల ఎంతో విడికి మారక ద్రవ్యం లోటు ఏర్పడుతుందనీ ఆయన తెల్పారు.

42 వేల మంది నిరుద్యోగం పాలయ్యే ప్రమాదం

1956 డిసెంబరు 31 నాటికి అమెరికాలో 27 కోట్ల పాలసీలు వుండే మేనేజర్లతో సహా 3 లక్షల 18 వేల మంది ఉద్యోగులు వున్నారు. మనదేశంలో 1 కోటి 20 లక్షల పాలసీలు వుంటే 50 వేలమంది ఉద్యోగులు వున్నారు. ఈ మిషన్లువస్తే 3 వేల మంది మాత్రమే మిగిలిపోతారు. మిగతా 42 వేల మంది నిరుద్యోగులుకాక తప్పదు. కాబట్టి రేషనల్ తాత్పర్యం చేసిన ఈ 10 సంవత్సరాల కాలంలో 29 వేల మందికి ఉద్యోగాలు దొరికాయి. దాదాపు సంవత్సరానికి 3½ వేల మందికి ఉద్యోగ వసతి కల్పిస్తున్నారు. ఇప్పటికి హయ్యర్ గ్రేడ్ అసిస్టెంట్ ప్రమోషను అనేవేసింది. మూడవ సంవత్సర ప్రణాళిక అంతకు 120 లక్షలమంది నిరుద్యోగులున్నారనీ, 2½ కోటు అర్ధ నిరుద్యోగులున్నారని ప్రభుత్వం అంటనా. దీనికితోడు మరొక 42 వేల మా ఉద్యోగులు కలుస్తారు.

అమెరికాలో ఈకంప్యూటర్లు పెట్టినందున 1955-60 మధ్యకాలంలో 25 శాతం సుమారు ఉద్యోగాలు కోల్పోయారు. 1961-66 మధ్యకాలంలో 40 లక్షల మన దేశంలో భీమానంద్ అమెరికాతో పోల్చుకుంటే 4 రెట్లు ఎక్కువ ఉద్యోగాలలో 122 రెట్లు ఎక్కువ వ్యాపారం చేస్తుంటన్నారు.

1965 డిసెంబరు 7, 8 తేదీలలో 38 యూనియన్ల అధ్వర్యాన ధర్నాలో ఒక సదస్సు జరిగిందనీ, దాని నిర్ణయానుసారం 24-1-66 హైదరాబాద్‌లో సిటీ కన్వెన్షన్ 9-2-66 న బందరులోనూ, 10-2-66 న విజయవాడలోనూ, 12 న రాజమండ్రిలోనూ సదస్సులు నిర్వహించామనీ తెల్పారు. ఈ నెలాఖరుకు విగ్రహపట్టం మరికొన్నిముఖ్యపట్టణాలలోనూ, మార్చి మొదటివారంలో ప్రదేశ్ సదస్సు హైదరాబాద్‌లోనూ జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు వెల్లడించారు. సాంఘిక హోదాలను యివ్వాల్సిన కొరకం వేర విషయంలో మాకు నిత్యం ఎన్నో అనుభవాలు కలుగుతూ వుంటవి. మాతో సంప్రతించకుండా, అనుభవం లేనివారు చేసే నిర్ణయాలలో తమకు వెద్ద వేదు వస్తుందనీ, కాన వారికిచేసే పని విషయంలో మాతో సంప్రతించి మా సలహా అమ తీసుకోవాలనీ అన్నారు.

భీమాసంస్థ దేశంలో అనేకమందికి ఇన్సు నిర్మాణానికి అవసరిస్తుంది. మాకు మాత్రం ఇళ్ళు లేవు. కాలయాపన లేకుండా మాతో సంప్రతించి ఉద్యోగులకు ఇళ్ళను నిర్మించాలని,

దేశంలోని మిగతా డివిజన్లకోసరే మచిలీపట్నం డివిజన్‌లోకూడా పెన్షన్ ఫూల్స్‌ను ఏర్పాటుచేసి వారికిచ్చే అదనపు వేతనం ప్రమోషన్లు యివ్వాలని,

మచిలీపట్నం కార్యాలయం, అవిభక్త రాష్ట్రంలో ఎంతో ప్రాముఖ్యత గడించింది. వ్యాపారంలో కూడా మిన్నగా నిలిచింది. అయితే అసీసు వర్గాలేమీ, తత్ఫలమే అన్ని పొత్కాలలో మంచి భవనం నిర్మించాలి.

జూనియర్ అసిస్టెంటు ఐయుటవాళ్ళను నేమూ వేస్తున్నారు. అది మంచి పద్ధతిగాదు. ఉద్యోగులనుండి జూనియర్ అసిస్టెంటు ప్రమోట్ చేయాలి

ప్రమోషన్ వ్యవహారంలో నిత్యం ఎన్నో అవకతవకలను ఎదుర్కొంటున్నాం.

ప్రస్తుతమున్న ప్రమోషన్లలో 70 శాతం సీనియారిటీపైన్టి, మిగతా 30 శాతం వాటి నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి యివ్వాలని, ఇంటర్వ్యూలలో కాబ్రిడెన్షియల్ రిపోర్టు తదంగం తీసివెయ్యాలి"

శ్రీ మెసయ్యా నిరాహారదీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 17

అమీర్‌పేట, హైదరాబాద్ ధాసియన్ ఇండస్ట్రీస్‌లో పనిచేస్తున్న కార్మికులను యజమాని గత సెప్టెంబరులో తొలగించాడు. యూనియన్ అధ్యక్షులు శ్రీ పోటూరి నాగేశ్వరరావు సంతాపదీక్ష ఆరంభించారు. లేబర్ ఆఫీసర్ కన్సిలియేషన్‌లో ఐదుగురు కార్మికుల తీసుకోటానికి యజమాని వాగ్దానము చేసి తమవాత ఒక్క కార్మికుని తీసుకోలేదు. ఈలోగా యజమాని పనిచేస్తున్న కార్మికులతో మరల పని ప్రారంభించాడు. అందరిని పనిలోకి తీసుకొన గోరుతూ యూనియన్ అధ్యక్షులు. పనిచేస్తున్న తొలగింపబడిన కార్మికులు అయిన శ్రీ మైసయ్య 14 వ తేదీ సాయంత్రం ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు.

వనన్ యాంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. యల్. మహేంద్ర దీక్ష బూనిన కార్మికుని పరామర్శించినట్లు.

కర్నూలు ప్రభుత్వ ప్రెస్‌వర్కర్సు కమిటీ ఎన్నికలు 12 వ తేదీన జరిగినాయి, ఈక్రింది వారు పోటీలో ఎన్నిక అయినారు:

శ్రీ ఏ. రామస్వామిరాజా (మినహా), శ్రీ ఎ. గవూర్ (కంపోజింగ్), శ్రీ వి. దొరైరాజా (బైండింగ్), శ్రీ వి. కృష్ణమూర్తి (మిస్‌లేనియస్), శ్రీ దేవానందము (డిస్పాచింగ్) వారు పోటీలేకనే ఎన్నికైనారు.

శ్రీహరికోటఫిర్కాఅడవి సరుకుల ఎగుమతిపై అధికారుల జులుం

స్వంత భూములనుండి ఎగుమతి చేస్తున్నవని తెలిసినా వాటిపై అక్రమంగా మామూళ్ల వసూలు

మూళ్ళూరుపేట, ఫిబ్రవరి 16

నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేటతాలూకా శ్రీహరికోట ఫిర్కానుండి మద్రాసుకు ఎగుమతి అయ్యే అడవిసరుకులు, రైతుల స్వంత భూములవే అయినప్పటికి వాటిపై పన్నులు అక్రమంగా వసూలు చేయబడుతున్నవి. ఈ ఫిర్కాను ఏజన్సీగా ప్రభుత్వం ప్రకటించినా ఈసడ్డతని పాటించు శాఖ అధికారులు మానటంలేదు.

ఈ విషయాన్ని వివరిస్తూ సూళ్ళూరుపేట డ్రాప్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ డి. టి. పరమానందంగారు క్రింది విధంగా తెలుపుతున్నారు.

నెల్లూరు జిల్లా, సూళ్ళూరుపేట తాలూకాలో శ్రీహరికోట ఫిర్కా సముద్రసీటికో చుట్టి వేయబడిన ఫిర్కా. ఈ ఫిర్కాలోని ప్రజలు ఐయిటి ప్రసంత ప్రజలను కలుసుకోవలసిన్న లేదా యితర వసులమీద రావలయున్న 18 మైళ్ళు ఎడవలో ప్రయాణము చేస్తే తప్ప వేరు మార్గము లేదు. మొత్తం ప్రజలలో బస్సు, రైలు మొదలగు యంత్ర వాహనములను చూసినవారు నుమారు నాటికి 50 మందిపైగా యున్నారు. ఈ ప్రజలు జీవించుటకు పొలములు దాల కొద్ది గనుక ప్రధానముగా తమకిచ్చిన ఇతరకాలు చెట్లను తమ సొంత పట్టాపొలములో పెంచుతున్నారు. వీటిని నరికింది ఈ కర్రలను మదరాసుకు ఇక్కడగుహాము శివాలు మీద సదవలపై నమ్మింది అమ్మి, దానివల్ల వచ్చిన ఆదాయము మీద జీవించుచున్నారు. ఇదిగాక పేములు, చింత, తుంకుడు మొదలగునవి చెట్లను పెంచి వీటివ్వారా వచ్చే వల్ల ఆదాయము మీద ఆధారపడి కొందరు జీవించుచున్నారు. ఇంకవేరు విధమైన ఆదాయములు లేవు. ఈలాంటి నిత్య దారిద్ర్యమును అనుభవించుచున్న ఈపేదప్రజలవద్ద, నాగరిక ప్రపంచమునుండి ఉద్యోగనిమిత్తమై వెళ్ళిన అటవీశాఖ ఉద్యోగస్తులు ఉన్న 1 టికి రెండు రూపాయలు లంచమిస్తే తప్ప సదరు పని కర్రలను మదరాసుకు పోనిచ్చుటలేదు. ఈ కర్రలు తమ సొంతం పట్టాపొలములోని నరికించినామని చెప్పుకొని వచ్చినప్పటికిని ఈ విషయము అటవీ శాఖవారికి తెలియుచుండి నప్పటికి సదవలను పోనివ్వకుండ తప్పనిసరి ఉన్న 1 టికి 3 రూపాయలు వసూలు చేసుకుని వదలుచున్నారు. పోనీ పట్టాపొలములో కర్రను నరికించి మదరాసుకు రవాణా చేసుకొనుటకు రైతులు అటవీశాఖ రేంజరు ఆఫీసరుకు అర్జీలు పెట్టుకున్నప్పటికి నెలంతరబడి మంజూరు చేయడము లేదు. అందువలన కర్రలు పండి నరకకుండ విడువబడిన కొన్ని వేలమంది కార్మికులకు పని దొరకక, రోజుకు ఒక పూట కూడ అన్నము దొరకక వస్తు యుండడము జరుగుతూంది. అందుచే చాలమంది చీరాల, పేరాల ప్రదేశాంతరము వలన వెళ్ళడము జరిగింది. సొంత పట్టాలలో పండు పేసుకు, చింత, తుంకుడు కోసుకొన్న వీరివద్ద లంచములు తీసుకొనడము, యియ్యని వారిమీద కేసులు పెట్టడము మొదలగు అక్రమాలు జరుగుచున్నవి.

ఈ ఫిర్కాను ఏజన్సీ ప్రాంతముగా ప్రభుత్వము ప్రకటించినా, ఇప్పటి అక్రమాలను ప్రజలు పడుచున్న అగ్రక యిబ్బందులను ప్రభుత్వమువారు చూచినా చూడనట్టు వుండుట కోదనీయము.

ఈ ఫిర్కాలో మాళ్ళూరుపేట నుండి రోడ్డు వేయుటకై కేంద్ర ప్రభుత్వం నమ్మతించి 1962 సంవత్సరములో కాంట్రాక్టుకు అప్పచెప్పడమైనది. కాని యింతవరకు పనిమొదలు గూడా వని పూర్తికాలేదు. ఈ రోడ్డుమీద పూర్తి అయితే తప్ప వారి వ్యాపారము అభివృద్ధి చేసుకొనుటకు వీలుండదు.

ఇకనైన శ్రీహరికోటలోని అందగొలు అటవీశాఖ ఉద్యోగులమీద ప్రభుత్వము గట్టి దర్యాప్తు తీసుకొంటుందనీ, ప్రజలకు న్యాయము కలుగజేస్తుందనీ, త్వరలో రోడ్డును పూర్తి చేయుదురని ఆశించుచున్నాను.

లారీ ప్రమాదం వల్ల రాజమండ్రిలో విద్యార్థి మృతి

రాజమండ్రి, ఫిబ్రవరి 16

రాజమండ్రికి మూడుమైళ్ళదూరంలో వున్న కొంతమూరు గ్రామ కాపురస్తుడు రాజమండ్రి వీరేశలింగం హైస్కూలు విద్యార్థుడు అయిన దొర్లిన నారాయణరావు, యనమల విజయకుమార్ నిన్న సాయంత్రం 4కో సైకిల్ మీద స్కూలునుండి ఇంటికి వోవుచుండగా ఒక లారీ వేగంగా వచ్చి దొర్లిన నారాయణరావుమీదగా పోయింది. అతడు అక్కడే మరణించాడు. ఇంతలో విజయకుమార్ మరో ప్రక్కకి నడవడమ ప్రమాదాన్నుండి తప్పుకొన్నాడు. ఇద్దరు రోడ్డుమీద ఎడమవేపు మీదుగానే పోతున్నారని తెలిసింది.

నల్లూరి వర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. శ్రీ మోహనరావు, 3 వ టౌన్ పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వై. ఎ. ఎ. నర్సింగరావు గారలు స్థలమును అరెస్టుచేసి శవమును స్వాధీనపరచుకొన్నారు.

నారాయణరావు మరణానికి సానుభూతిగా ఈ రోజు వీరేశలింగం హైస్కూలు మూసివేశారు (సిసి)

బాపట్ల తాలూకాలో కమ్యూనిస్టు పార్టీ నిధికి రు 5500 లు వసూలు కై తాలూకా కమ్యూనిస్టు సమితి నిర్ణయం

బాపట్ల ఫిబ్రవరి 15

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా కమ్యూనిస్టు కౌన్సిల్ సమావేశం బాపట్లపార్టీ ఆఫీసులో ఫిబ్రవరి 12, 13 తేదీలలో జరిగింది.

జిల్లాపార్టీకార్యదర్శి శ్రీ ఏ. శ్రీరాములుగారు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై రాజకీయ నివేదికను యిచ్చారు. తర్వాత శ్రీ మెట్టపెంకట సుబ్బారావుగారు గత జనవరి నుండి తాలూకా కమిటీ కార్యకలాపాల రిపోర్టు నిచ్చారు. తదనంతరము గత తరం నుండి తాలూకాపార్టీ కార్యదర్శిగా వున్న శ్రీ కృపానందము జిల్లా వ్యవసాయ కార్మికసంఘ బాధ్యతతో మారుపడుటకు వెళ్ళినందున ఇతడు తాలూకా పార్టీ కార్యదర్శిగా శ్రీ మెట్ల వెంకటసుబ్బారావుగారిని ఎన్నుకోవడమైనది. తాలూకా కమిటీ కార్యదర్శివరముగా శ్రీయుతులు మెట్ల వెంకటసుబ్బారావు, ఏ. శ్రీరాములు, దాసినేని సుబ్బారావు, నల్లమోతు వెంకటేశ్వరుగార్లను ఎన్నుకోవడము జరిగింది.

ఈక్రింది కార్యక్రమము తీసుకోబడినది. (1) ఈ నెలాఖరివరకి పార్టీ సభ్యత్వ దినుసు పూర్తిచేయాలని, (2) మార్చి 10 వ తారీఖు నాటికి తాలూకా మొత్తముగా సుమారు 20 గ్రామాలలో రు. 5500 ల పార్టీ నిధి వసూలుచేయాలి, (3) ఆంధ్రప్రదేశ్ రైతు మహాసభవారికి తాలూకాలో 2000 రైతుసంఘ సభ్యత్వము చేర్పించి మహాసభ 10మంది ప్రతినిధులు వెళ్ళుటకునిర్ణయించుకోబడింది, (4) అలాగే తాలూకాలో వ్యవసాయ కార్మికసంఘ సభ్యత్వము 3 వేల చేర్పించుటకు కార్యక్రమము తీసుకోబడినది.

పార్టీ నిర్మాణము ప్రజాసంఘాలకు సంబంధించిన అనేక విషయాలు చర్చించుకొన్నారు.

ఆళ్ళగడ్డ తాలూకాలో

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డ తాలూకాలో కమ్యూనిస్టు పార్టీ నిధివసూళ్ళ కార్యక్రమము మొదలయింది. 3 వేల రూపాయలు వసూలు చేయాలన్న తాలూకా సమితి నిర్ణయ ప్రకారం ఆళ్ళగడ్డ తాలూకా పీరారెడ్డిపల్లె గ్రామానికి జిల్లాసమితి కార్యకర్త పట్టాలు శ్రీ పొమిరెడ్డి శ్రీ పోడన రామిరెడ్డి, శ్రీ ఆదమ కామిరెడ్డి, కె. సి. శేషాద్రి రైతుసంఘ కార్యదర్శి శ్రీ డి. వెంకటేశ్వరరావుగారు 12 వ తేదీ దళంగా వెళ్ళి పార్టీ పట్టాలు, సానుభూతిపరుల వసూలేశం ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని వివరించారు. పార్టీ సభ్యులు, సానుభూతిపరులు 13 మంది వెంటనే 215 రూపాయలు వాగ్దానం చేయగా రు. 55 లు వసూలేశంలోనే వసూలు అయ్యింది. గ్రామాల కార్యదర్శి శ్రీ రాధాకృష్ణ, మరొక రు. 300 లు వాగ్దానం చేశారు. 15 వ తేదీ ఓబులంపల్లెలో పార్టీసభ్యుల వసూలేశం జరిగింది. ఆ వసూలేశంలో శ్రీ బారిరెడ్డి రు. 450 లు వాగ్దానం చేసి యీ నెల 28 వ తేదీలోపల యిస్తానని చెప్పాడు. రు. 3000 లకు తగ్గకుండా పార్టీ నిధి వసూలు చేయాలని తాలూకా సమితి తీసుకున్న నిర్ణయం జయప్రదమౌతుందని, కార్యకర్తలలో ఉత్సాహం కలదని సర్వత్రా వినిపిస్తున్నారు.

ఫిబ్రవరి 28 న పేపరుమిల్లు కార్మికుల నిరశన దీక్ష

రాజమండ్రి, ఫిబ్రవరి 17

తమ కోర్కెలను, పేపర్‌మిల్లు మేనేజ్‌మెంటు అంగీకరించని పక్షంలో ఫిబ్రవరి 28 న నిరశనవ్రతం జరపాలని రాజమండ్రి పేపర్ మిల్లు వర్కర్సు యూనియన్ కార్యవర్గం, శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి అధ్యక్షతను, మొన్న తీర్మానించింది.

వారి కోర్కెలివి:

1. కార్మికులకు వెంటనే బోనస్సు చట్ట ప్రకారం అమలు పరచాలి,

2. కరువుభత్యి జీతాలు, అలవెన్సులు పెంచాలి.

3. స్కీంలు పనిచేసున్న 40 కార్మికులకు అయా జీతాలు వెంటనే మేనేజ్‌మెంటు అమలు పరచాలి.

4. తెలుగు కార్మికులకు, మార్వాడీ కార్మికులకు జీతాల తారతమ్యం 25% కంటే లేదా చూపించాలనీ.

5. కేంటీన్ వర్కర్సు అక్రమము తొలగించిన విషయం మరలనీ పరిష్కరించాలి

6. ఎస్సెంషన్ వర్కర్సు ప్రావిడెంటు ఫండు, ఇ. ఎస్. స్కీములు వెంటనే అమలు పరచాలి.

